ఏక్ దం న్యూస్
సమగ్ర తెలుగు దినపత్రిక
8790055545

ఏక్ దం న్యూస్ తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేఖరులు గా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాష పై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరుతున్నాము.

కావలసిన ప్రాంతాలు

కరీంనగర్ : కరీంనగర్-1, కరీంనగర్-2, గంగాధర, గన్నేరువరం, రామడుగు, చొప్పదండి, చిగురుమామిడి, కొత్తపల్లి, తిమ్మాపూర్, మానకొండూర్
పెద్దపల్లి : పెద్దపల్లి టౌన్ & రూరల్, జూలపల్లి, పాలకుర్తి, అంతర్గాం, ఎలిగేడు, శ్రీరాంపూర్, సుల్తానాబాద్, ఓదెల, రామగుండం, 8 ఇన్ క్లైయిన్ కాలని, కమాన్‌పూర్, గోదావరిఖని టౌన్, మంథని, ధర్మారం
రాజన్న సిరిసిల్ల : సిరిసిల్ల, వేములవాడ రూరల్, కోనారావుపేట, ఎల్లారెడ్డిపేట్, వీర్నపల్లి, తంగళ్లపల్లి, ముస్తాబాద్, ఇల్లంతకుంట, బోయినిపల్లి, చందుర్తి, రుద్రంగి, గంభీరావుపేట
జగిత్యాల : జగిత్యాల టౌన్, రాయికల్, మేడిపెల్లి, సారంగాపూర్, బుగ్గారం, ఇబ్రహీంపట్నం, కోరుట్ల, మల్లాపూర్, గొల్లపల్లి, పెగడపల్లి, ధరపురి, వెల్గటూర్, మల్యాల, కొడిమ్యాల, ఎండపల్లి, కథలాపూర్, బీర్పూర్, మెట్‌పల్లి
హుజూరాబాద్ : హుజూరాబాద్ టౌన్, శంకర్‌పట్నం, సైదాపూర్, వీణవంక, జమ్మికుంట, ఇల్లందుకుంట,
మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

ఏక్ దం న్యూస్
సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదివారం 08 జూన్ 2025 | తెలంగాణ | సంపుటి : 01 | సంచిక 05 | పేజీలు 04

# మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు అవకాశం దక్కేనా?

## కవ్వంపల్లి సత్యనారాయణకు స్థానం దక్కనున్నట్టు జోరుగా ప్రచారం



- తెలంగాణలో కేబినెట్ విస్తరణకు హైకమాండ్ ఓకే.
- మాదిగ వర్గం నుంచి సత్యనారాయణకు అవకాశం...!
- మాల వర్గం నుంచి వివేక్‌కు దక్కిన ఛాన్స్...!
- ముదిరాజ్ సామాజికవర్గం నుంచి శ్రీహరికి ఛాన్స్...!



**ఏక్ దం న్యూస్,హైదరాబాద్, జూన్ 6:**

తెలంగాణలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో ఎస్సీ వర్గీకరణ అమలుకు న్యాయం చేసేలా, మాదిగ సామాజిక వర్గానికి ప్రాధాన్యం కల్పించనుందని విశ్వసనీయ వర్గాల సమాచారం. ముఖ్యంగా మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణకు మంత్రివర్గంలో స్థానం దక్కే అవకాశం బలంగా కనిపిస్తోంది.

**మాదిగల పోరాటం ఫలించనుందా?**

గత కొద్ది వారాలుగా మాదిగ సామాజిక వర్గానికి మంత్రివర్గంలో ప్రాతినిధ్యం కల్పించాలని మాదిగ వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు గట్టిగా వినతి చేస్తూ వచ్చారు. ఈ మేరకు వారు ఇటీవలే డిల్లీకి వెళ్లి కాంగ్రెస్ అధిష్టానాన్ని కలిసిన సంగతి తెలిసిందే. ఇక తాజాగా వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూడా కలిసి తమ అభిప్రాయాలు తెలియజేశారు.

**వర్గీకరణ అమలు – మాదిగలకు గుర్తింపు**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఎస్సీ వర్గీకరణ అమలుకు చర్యలు తీసుకోవడం, ముఖ్యంగా మాదిగలకు న్యాయం చేయాలనే ఆలోచనతో ముందుకు సాగిన చర్యలు మాదిగ సామాజిక వర్గంలో విశ్వాసాన్ని పెంచాయి. ఈ చర్యల పట్ల మాదిగ నేతలు పలుమార్లు ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. "కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగల పట్ల ప్రేమను చూపించింది" అనే మాటను వారు బహిరంగ సభలలో పలుమార్లు అన్నారు.

**కవ్వంపల్లి పేరు పరిశీలనలో**

ఈ నేపథ్యంలో మానకొండూర్ నియోజకవర్గానికి చెందిన డా. కవ్వంపల్లి సత్యనారాయణ పేరు మంత్రివర్గ అభ్యర్థిగా ప్రాధాన్యంతో పరిశీలనలో ఉన్నట్టు పార్టీ వర్గాలు సంకేతాలు ఇస్తున్నాయి. ఇప్పటికే ఆయన ప్రభుత్వానికి, పార్టీకీ అత్యంత సమర్పితుడిగా సేవలందిస్తున్నారు. మాదిగ వర్గానికి చెందిన సీనియర్ నేతగా ఆయనకు క్యాబినెట్ లో స్థానం దక్కడం ద్వారా సామాజిక న్యాయానికి తగిన గుర్తింపు లభిస్తుందన్న అభిప్రాయం విపక్షాలలోనూ, పౌరసమాజంలోనూ వ్యక్తమవుతోంది.

**మాదిగల ఆశల బాటలో కవ్వంపల్లి?**

కాంగ్రెస్ అధిష్టానం త్వరలోనే మంత్రివర్గ విస్తరణపై అధికారికంగా ప్రకటించనుంది. ఈ నేపథ్యంలో మాదిగ సామాజిక వర్గంలో ఆనందం, ఎదురుచూపులు నెలకొన్నాయి. కవ్వంపల్లికి అవకాశం దక్కితే అది మాదిగల పోరాటానికి ప్రతిఫలమే కాక, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు నెరవేర్పుగా భావించవచ్చు అని బావిస్తున్నారు

### నెరవేరేన మాదిగల కల..?

- మాదిగ సామజిక వర్గం నుండి కవ్వంపల్లి కి అవకాశం.
- ఇప్పటికే ఎస్సీ వర్గీకరణ అమలు చేసి మాదిగల పట్ల ప్రేమ ను చూపించిన కాంగ్రెస్ ప్రభుత్వం

మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు అవకాశం ఇవ్వాలని కోరుతూ మాదిగ ఎమ్మెల్యేలు గత కొద్ది రోజులుగా పోరాటం చేస్తున్నారనే చెప్పాలి. ఇదే విషయమై ఇప్పటికే మాదిగ ఎమ్మెల్యే లు డిల్లీకి వెళ్లి కాంగ్రెస్ అధిష్టానాన్ని కలవడం జరిగింది. తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూడా కలవడం జరిగింది. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మాదిగల పట్ల ప్రేమ చూపింది. అందుకు యావత్ మాదిగ సామజిక లోకం కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డికి ఋణ పడి ఉన్నదని మాదిగ ఎమ్మెల్యేలు చాలా సభల్లో ఈ విషయాన్ని చెబుతూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులు మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ కే దక్కినట్టు వార్తలు వినిపిస్తున్నాయి. మంత్రివర్గ విస్తరణలో మాదిగ సామజిక వర్గం నుండి కవ్వంపల్లికి క్యాబినెట్‌లో స్థానం దక్కే అవకాశం ఉందని తెలుస్తుంది.









# విద్యార్థుల భవిష్యత్తుకు దిక్సూచి మానేరు విద్యా సంస్థలు

## కేంద్ర మంత్రి బండి సంజయ్

**ఏక్ దం న్యూస్, కరీంనగర్, జూన్ 7:**

విద్యారంగంలో ఉత్తమతకు మారుపేరుగా నిలిచిన మానేరు విద్యాసంస్థలు ఈ తరం విద్యార్థులకు భవిష్యత్తు దిశగా మార్గనిర్దేశకంగా నిలుస్తున్నాయని కేంద్ర హెూంసాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ఆయన కరీంనగర్ తీగలగుట్టపల్లిలో మానేరు హగ్స్ అండ్ హార్ట్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానేరు విద్యాసంస్థలు గత 39 ఏళ్లుగా విద్యారంగంలో సేవలందించడమే కాకుండా, ఇప్పుడు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విద్యను అందించడం అభినందనీయం అని ఆయన తెలిపారు. ఇలాంటి సంస్థలు యువతకు విశ్వస్థాయి అవకాశాలు తెరవడం ద్వారా వారి జీవితం మారుస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యా రంగంలోనే కాకుండా, ఇతర సామాజిక కార్యక్రమాలలో కూడా మానేరు సంస్థల పాత్ర గొప్పదని కొనియాడారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మానేరు విద్యాసంస్థలు 39 ఏళ్లుగా కరీంనగర్ జిల్లాలో విద్యా ప్రకాశాన్ని చిందిస్తున్నాయి. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన అన్ని అంశాలు ఇక్కడ బోధించబడుతున్నాయి అని అన్నారు. విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి మాట్లాడుతూ హగ్స్ అండ్ హార్ట్స్ ఇంటర్నేషనల్ స్కూల్ లో విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత విద్యా విధానం, సృజనాత్మకత, నైపుణ్యాల అభివృద్ధికి తోడ్పడే మౌలిక సదుపాయాలు అందిస్తున్నాము. ఇది పూర్తిగా నూతన తరం అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపుదిద్దుకున్న పాఠశాల అని తెలిపారు. ఇటీవల జేఈఈ, ఐఐటి, ఎంసెట్, ఇంటర్ మరియు సీబీఎస్ఈ పదవ తరగతి ఫలితాల్లో మానేరు విద్యాసంస్థల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలోనే కాకుండా ఆల్ ఇండియా ర్యాంకులు సాధించారని గర్వంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతారెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ రమేష్, మాజీ కార్పొరేటర్లు కోలగానే శ్రీనివాస్, కాసేట్టి లావణ్య శ్రీనివాస్, బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, స్కూల్ ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

---

# ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పేదలకు 25% ఉచిత సీట్లు కేటాయించాలి

## విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్




**ఏక్ దం న్యూస్, కరీంనగర్:**

విద్యా హక్కు చట్టం 2009 సెక్షన్ 12 ప్రకారం, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో బీసీ ఎస్సీ ఎస్టి మైనార్టీ, ఇతర పేద వర్గాల విద్యార్థులకు 25 శాంతం ఉచిత సీట్లు ఈ విద్యా సంవత్సరం నుంచే కేటాయించాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీమా సాహెబ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ 16 ఏళ్లు గడుస్తున్నా ఈ చట్టాన్ని అమలు చేయకపోవడం అత్యంత దురదృష్టకరం. పేదలకు విద్య, వైద్యం ఇవ్వగలిగితే ప్రభుత్వానికి మరో ఉచిత పథకం అవసరం లేదు. ప్రభుత్వ సబ్సిడీలు పొందుతున్న కార్పొరేట్ స్కూళ్లు 25 శాతం సీట్లు కేటాయించాలి. లేదంటే విద్యార్థి, యువజన సంఘాలతో కలిసి రోడ్డెక్కుతా అని హెచ్చరించారు. ఉచిత సీట్ల అంశంపై ప్రభుత్వ స్పష్టత లేకపోతే.. విద్యార్థుల ఉద్యమాలు తప్పవు అని అన్నరు.

# జర్నలిస్ట్ రెహమాన్‌పై కేసు పత్రిక స్వేచ్ఛపై దాడి

**టీడబ్ల్యూజెఎఫ్ నేతల ఆగ్రహం**





**ఏక్ దం న్యూస్ కరీంనగర్, జూన్ 6:**

జనం సాక్షి పత్రిక ఎడిటర్ ముజీబుర్ రెహమాన్‌పై నమోదైన కేసు అనేది పూర్తిగా అప్రజాస్వామికమని, ఇది పత్రిక స్వేచ్ఛపై నేరుగా దాడి అని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజెఎఫ్) జిల్లా నాయకులు మండిపడ్డారు. టీడబ్ల్యూజెఎఫ్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు, జిల్లా ఉపాధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య సంయుక్తంగా శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ, తక్షణమే అక్రమంగా నమోదైన ఈ కేసును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రశ్నించే గొంతులను నొక్కడమే లక్ష్యంగా రెహమాన్‌పై అక్రమ కేసు బనాయించారు. ఇది పత్రికా స్వేచ్ఛను అణచివేయాలని చేసిన కుట్రగా మేము చూస్తున్నాం టీడబ్ల్యూజెఎఫ్ నేతలు వ్యాఖ్యానించారు.

**రైతుల పోరాటాన్ని కవరేజ్ చేసినందుకే కేసా?**

పెద్దధన్వాడ గ్రామంలోని ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా రైతులు జరిపిన పోరాటంపై జనం సాక్షి పత్రికలో వార్తలు ప్రచురించారన్న కారణంతోనే రెహమాన్‌ను లక్ష్యంగా చేసి, రాజోలి పోలీసులు కేసు నమోదు చేశారని వారు ఆరోపించారు. నిజానికి, ఆందోళన కార్యక్రమంలో రెహమాన్ పాల్గొనలేదని స్పష్టంగా చెప్పారు. ఫ్యాక్టరీ యాజమాన్యం ఫిర్యాదు ఆధారంగా ఈ కేసు నమోదైందని తెలిపారు. ఈ చర్య పూర్తిగా కక్ష సాధింపు చర్యేనని, ఫ్యాక్టరీ యాజమాన్యం తమపై వచ్చిన వ్యతిరేకతను తట్టుకోలేక ఈ రకంగా జర్నలిస్టును లక్ష్యంగా చేసిందని వారు ఆరోపించారు. ప్రజల నిరసనలను కళ్లకు కట్టినట్లు చూపించడం వల్లే రెహమాన్‌ను టార్గెట్ చేశారు అన్నారు. వ్యతిరేక వార్తలపై అసంతృప్తి ఉంటే ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఫిర్యాదు చేయాల్సిన అవసరం ఉందని, ఒక బాధ్యతాయుతమైన ఎడిటర్‌పై నేరుగా కేసులు పెట్టడం అత్యంత దుర్మార్గమని విమర్శించారు. పర్యావరణానికి హానికరమైన ఇథనాల్ ఫ్యాక్టరీపై ప్రభుత్వమే చర్యలు తీసుకోవాలని, తప్పుడు ఫిర్యాదు చేసిన యాజమాన్యంపై విచారణ జరిపించాలని, జర్నలిస్ట్ రెహమాన్‌పై పెట్టిన కేసును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

# నూతన ఎస్సైని సన్మానించిన మాజీ ఎంపిటిసి




**ఏక్ దం న్యూస్/ఇల్లంతకుంట:**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల నూతన ఎస్సైగా బదిలీపై వచ్చిన సిరిసిల్ల అశోక్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం రేపాక గ్రామ మాజీ ఎంపీటీసీ కాత సుమలత మల్లేశం మర్యాదపూర్వకంగా కలిసి శాల్వాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఇల్లంతకుంట మండల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను మండల ప్రజలకు అన్ని విధాల మంచి సేవలు అందించాలని భవిష్యత్తులో ఉద్యోగరీత్యా పై స్థాయి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేశంతో పాటు గ్రామ మాజీ వార్డు సభ్యులు బాబు పాల్గొన్నారు.

# రైతులు భూసార ఫలితాల మేరకు ఎరువుల వినియోగం పెంచితే దిగుబడి పెరుగుతుంది





## - పంగిడిపల్లిలో భూసార మేళా రైతులకు తక్షణ ఫలితాలు

## - భాస్వరం అధికం జీవన ఎరువుల వినియోగంపై సూచనలు

**ఏక్ దం న్యూస్, వరంగల్:**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం పంగిడిపల్లి గ్రామంలో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ ఇండియా, నవక్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలోని ఉత్తమ పత్తి యాజమాన్య పథకం (బిసిఐ) కింద భూసార పరిక్షా మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిసిఐ క్షేత్ర సిబ్బంది కంచం అనిల్, రాజేందర్, సతీష్, సుమాంజలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్షేత్ర సహాయకుడు కంచం అనిల్ మాట్లాడుతూ, మానవులకు రక్తపరీక్ష ఎంత అవసరమో, నేల ఆరోగ్యాన్ని తెలుసుకునేందుకు భూసార పరీక్ష కూడా అంతే అవసరమని అన్నారు. మట్టి నమూనాల ద్వారా నత్రజని, ఫాస్ఫరస్, పొటాషియం వంటి స్థూల పోషకాలు ఎంతమేర ఉన్నాయో తెలుసుకొని, వాటి ప్రకారం సూచించిన మోతాదులో ఎరువులు వాడాలని సూచించారు. ఈ రోజున నిర్వహించిన పరీక్షలలో భాస్వరం ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారని తెలిపారు. దీని కారణంగా భవిష్యత్తులో సూక్ష్మ పోషకాల లోపం వచ్చే అవకాశముందని చెప్పారు. అందువల్ల రైతులు భాస్వరం ఉన్న కాంప్లెక్స్ ఎరువుల వాడకాన్ని తగ్గించాలని, భాస్వరం కరిగించే జీవన ఎరువులు వాడాలని సూచించారు. ఈ మేళాలో గ్రామానికి చెందిన సుమారు 50 మంది రైతులు పాల్గొని మట్టి నమూనాలను పరీక్షించి, తక్షణ ఫలితాలను పొందారు.



**ఆగినకన్నీళ్లు నేలపై రాలకుండా...**

ఆమె వాలుచేర్లో కూచోని
ఆకాశాన్ని చూస్తుంది
రాలిన సిందూరపు మరకలు
ఆకాశపు అతికించుకుందేమో నని

తెల్లబోయినముఖముతో కొయ్యబొమ్మల
ఉందకాశము
ఒళ్ళంతామబ్బులతో ఓడలాగినా
రేవులఉంది తనలోని
సముద్రం
ఆమె చూపులకు అర్థముతెలిసిన
సమాధానంచెప్పని తాడుపై నడిచివెళు
తున్న
గారడి అమ్మాయిలఉంది తనలోని
ఆశ్చర్యం

ఆమె నిన్నటి గ్యాపకాలు
గుర్తుచేసుకుంటు
రేపటి జీవితాన్ని కాగితముపై
రాసుకుంటు
చిగురించని ఒంటరితనాన్ని
పేపరులోమడిచి
ఓమూలకు విసిరేసింది

జీవితమంటె భ్రాంతిలోకి తోసి
బాధల కర్పూరం వెలిగించడమే కదా!
కడదాకా ఎవరుంటారు?ఎవరు
వెలుతారు?
తెలియని స్వప్నమే కదా?
నిన్న కరిగిపోయింది
ఆమెను ఒంటరిచేసి పక్షి
ఎగిరిపోయింది

అతడెక్క డున్నాడో
ఎవరిలోకములో అడుగుపెట్టాడో
శ్రుతితప్పిన హృదయపు ఆవేదన
చెవినపడుతుందో
లేదో తెలియక
ఈక్కడ ఒకజీవితము
వెలుతురుకొయ్యకు వేలాడుతుంది...

రోజులు గడుస్తున్నాయి
ఆకాశమలాగే ఉంది
కువకువల సవ్వడులులేని గూటిలో
కన్నులకోసము కలలపిట్టలు వెతికే
ప్రయాణంల ఉంది
జీవితముకూడ అంతే,
తోడొకరుంటేనే ఒంటిపైఆశలు ఆకుల్ల
అలుముకుంటాయి
తోడుకునే చేతులనిండా గోరింటలు
ఎర్రగాపూస్తాయి...

ఆమె లేచినిలపడింది
మెదడునుతొలుస్తు వందలగుట్టలై
పరుగేత్తుతున్నా
ఆలోచనలకు
దిశ నిర్దేశములేదు
అవి ఉరుకుతూనే ఉంటాయి
శరీరములో వేడి చాల్లారేవరకు
ఘూరముచాయ్ లాంటి పొగలు
దేహమంతా విస్తరిస్తూనే
ఉంటాయి...

ఆమె గదిలోకెళ్లి తలుపులు మూసింది
మూసినకళ్ళవెనక ఆగినకన్నీళ్లు
నేలపైరాలకుండా?
కొంగుతో ఒత్తిపట్టింది...

.... త్రిపుర సుందరి


మారుపాక కృష్ణ...



# దళితులకు న్యాయంగా రిజిస్ట్రేషన్ చేయమని కోరితే....

# కోర్టు వెళ్లమంటున్న తహసీల్దార్!





Date: 07-06-2025

శ్రీయుత గౌరవనీయులైన జాతీయ ఎస్‌సి కమీషన్ సభ్యులు
GOVT OF INDIA NEW DELHI
శ్రీ వడ్డేపల్లి రాంచందర్ గారికి.

విషయం- చిట్టెల మైసవ్వ, భర్త-రాజయ్య నేను ఎస్‌సి మాదిగ కులనికి చెందిన వ్యక్తిని నేను నా స్వంత పట్టా భూమి.

సర్వే నం- 853/బీ 0.19 1/2, గుంటలు, 853/సీ 0.39, గుంటలు మొత్తము వీస్తీర్ణము ఎకరం 18-1/2 గుంటలు, సర్వే నెం. 853/ఎ, 0.19 1/2 గుంటలు, 853/డి, 0.39 గుంటలు మొత్తం భూమి ఎకరం 18 1/2 గుంటలు. మాకుటుంబ ఖర్చుల నిమిత్తము విక్రయించితినిమి ఇట్టి భూమికై తేది-28.03.2025 రోజున స్లాట్ బుక్ చేసుకోని చిగురు మామిడి సబ్ రిజిస్ట్రార్ అఫీస్‌కి వెళ్లాను ఎం.ఆర్.ఓ గారు రిజిస్ట్రేషన్ చేయమంటే సరైన కారణం లేకుండ స్లాట్ రీషెడ్యూల్ చేసుకోని రమన్నరు. తేది-23.04.2025 రోజున నేను వెళ్లాను కాని రిజిస్ట్రేషన్ చేయలేదు. 3నెలల నుండి వృద్దురాలైన నన్ను ఎంఆర్ఓ. ఆఫీస్ చుట్టు తింపుకుంటున్నారు. తేదిలలో-05.05.2025, 23.05.25 తప్పుదు ఎండార్స్‌మెంట్ ఇచ్చి నీను నీకు రిజిస్ట్రేషన్ చేయను అని చెబుతున్నారు. దీనికి గాను నాకు 1975లో తోక పాస్‌బుక్ మరియు 1995లో జరిచేసిన రైతు పాస్‌బుక్ మరియు ధరణి పాస్‌బుక్‌లు కలవు. 1987 - 1988 నుండి రెవెన్యూ రికార్డులలో నేను ఉన్నట్టు ఎమ్.అర్.ఓ. గారు తేది- 09.04.2025 రోజున మోక ఎంక్వయిరి చేసి చుటుప్రకల రైతుల వాంగ్మూలం తీసుకోని 853సర్వే నంలో చిట్టెల మైసవ్వ, భర్త- రాజయ్య, మరియు చిట్టెల రాములు, తండ్రి-లింగయ్య, గార్లు మొక మిద ఉన్నారు అని పంచనామ పత్రము ఇచ్చినారు. ఇ భూమి పై సర్వహక్కులు చిట్టెల వంశస్తులకు ఉన్నాయి అన్ని RDO గారు కూడ పత్రిక విలేకర్ల సమవేశంలో చెప్పిన్నారు. ఇట్టి భూమి పై సర్వహకులు మాకే ఉన్న కాని చిగురు మామిడి ఎం.ఆర్.ఓ. ముద్దసాని రమేష్ గారు విక్రయ రిజిస్ట్రేషన్ చేయడం లేదు. దానికి కారణం లోకయుక్తలో కంప్లేట్ ఉందని మరియు ఎస్‌సి, ఎస్‌టి కమిషన్‌లో మాతంగి తిరుపతి మరియు మాతంగి అనిల్ కంప్లేట్ ఇచ్చారు అని వారి దగ్గర ఎలాంటి రేవెన్యూ రుజువులు లేకపోయిన మాకు రిజిస్ట్రేషన్ చెయడం లేదు. మాతంగి తిరుపతి అనే వ్యక్తి మనసికంగా మతిస్తిమితం లెని వ్యక్తి వారికి ఎలాంటి హకులు సర్వేనెం 853లో లెవు. కావున మామీద దయవుంచి మాకు న్యాయం చేయగలరు అని మా యొక్క మనవి.

ఇట్లు.
చిట్టెల మైసవ్వ W/o. రాజయ్య
చిగురు మామిడి,
ఇ.నెం. 6-87, కరీంనగర్,
తెలంగాణ, 505467.
సెల్- 9676226500.

ఏక్ దం న్యూస్, చిగురుమామిడి :
చిగురుమామిడి మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 853 భూమిపై పూర్తి రికార్డు ఆధారాలతో హక్కులు ఉన్నా, దళితుల పట్ల వివక్ష చూపుతూ, "కోర్టుకెళ్లండి" అని చెప్పడం తగదు అంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో తహసీల్దార్ ముద్దసాని రమేష్ తీరును తీవ్రంగా ఖండిస్తూ, నేషనల్ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ ని దళితులు న్యూఢిల్లీలో కలిసి ఫిర్యాదు చేశారు.

**తహసీల్దార్ నిర్లక్ష్యం - రికార్డులు ఉన్నపటికీ తప్పుదారి ?**

దళితుల భూములకు సంబంధించి చిగురుమామిడి తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న పూర్తి రెవెన్యూ రికార్డులు స్పష్టంగా చెబుతున్నప్పటికీ, తహసీల్దార్ "పట్టా రద్దుచేయండి" అన్నారంటూ ఎవరో పేరులేని వ్యక్తిని ప్రస్తావిస్తూ న్యాయహక్కును విస్మరిస్తున్నారని దళితులు వాపోతున్నారు.

**ఆర్డీవో పరిశీలనలో దళితుల పక్షాన స్పష్టత**

గత మే 21న ఆర్డీవో మహేశ్వర్ స్వయంగా తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, సర్వే నం. 853 పై పూర్తి హక్కులు చిట్టెల రాములు (సన్నాఫ్ లింగయ్య), చిట్టెల మైసవ్వ (వైఫ్ ఆఫ్ రాజయ్య) వారసులకు ఉన్నట్టు స్పష్టంగా పేర్కొన్నారు. 1987–88 నుండి ఇప్పటివరకు పహానీలు, పాస్ బుక్స్, ధరణి రికార్డులన్నీ వారి పేర్లపైనే ఉన్నట్లు తేలింది.

**ఫీల్డ్ ఎంక్వైరీ చేసి కూడా పట్టా మంజూరు చేయని తహసీల్దార్**

తహసీల్దార్ ముద్దసాని రమేష్ స్వయంగా మోక మీదికి వెళ్లి ఫీల్డ్ ఎంక్వైరీ చేసి, చుట్టుపక్కల రైతుల వాంగ్మూలాలు సేకరించి, పంచనామా తయారు చేసినప్పటికీ, దళితుల పేరుపై పట్టా మంజూరు చేయకపోవడం అన్యాయమని సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ ఎంక్వైరీలో గిర్దావర్ తారాదేవి, పోలీస్ అధికారులు, గ్రామ పెద్దలు కూడా పాల్గొన్నారు. అయినప్పటికీ అధికార నిర్లక్ష్యం కారణంగా దళితుల హక్కులు నిరాకరించబడుతున్నాయి.
అన్నారు

**"పట్టా ఇవ్వండి అంటే కోర్టుకెళ్లండి అంటారా?"**

"ఎవడో ఓ వ్యక్తి వచ్చి రెవెన్యూ రికార్డులు లేనందున పట్టా ఇవ్వవద్దని చెప్పినంత మాత్రాన, ప్రభుత్వ అధికారిగా మీరు చట్టబద్ధమైన రికార్డులను పట్టించుకోకపోవడం ఎంతవరకు న్యాయసమ్మతం?" అని దళితులు ప్రశ్నిస్తున్నారు. ఈ సమస్యపై న్యూఢిల్లీలోని ఎస్సీ ఎస్టీ నేషనల్ కమిషన్ దృష్టికి తీసుకెళ్లిన దళితులు, తమపై కొనసాగుతున్న న్యాయ నిర్లక్ష్యం, వ్యవస్థాపిత వివక్షపై అధికార విచారణ జరిపి తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలంటూ విజ్ఞప్తి చేశారు.

# ఇల్లంతకుంట మండల వ్యాప్తంగా ఘనంగా బక్రీద్ పండగ

## కులాలకు మతాలకు అతీతంగా సంపక్తి భోజనాలు






ఏక్ దం న్యూస్/ఇల్లంతకుంట:
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల వ్యాప్తంగా రేపాక గాలి పెల్లి ఇల్లంతకుంట గ్రామాలలో త్యాగానికి ప్రతీకగా జరుపుకునే పండగ బక్రీదు పండుగ. ఈ పర్వదినం సందర్భంగా మండలంలో పలు గ్రామాల్లో ముస్లిం పెద్దలు ప్రార్థనలు నిర్వహించారు అనంతరం కులమతాలకు అతీతంగా భోజనాలు కలిసి చేశారు.

**జవాన్ కు ఘనంగా సన్మానం**

బక్రీద్ పర్వదినం సందర్భంగా గత నెలలో కాశ్మీర్లో జరిగిన ఆపరేషన్ సింధూరిలో పాల్గొని ఇంటికి చేరుకున్న అంతటి అనిల్ కుమార్ ను ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన ముస్లిం కుటుంబ సభ్యులు మత పెద్దలు ఘనంగా సన్మానించారు.

**రేపాకలో ఘనంగా బక్రీద్ పండుగ**

ఇల్లంతకుంట మండలంలోని రేపాక గ్రామంలో ఇల్లంతకుంట మండల నూర్ భాషా సంఘం అధ్యక్షులు సలీం ఆధ్వర్యంలో ఘనంగా బక్రీద్ పండుగను నిర్వహించారు ఈ కార్యక్రమంలో రేపాక గ్రామంలో ప్రజలతో పాటు మండలానికి చెందిన పలువురు ముస్లింలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ అధ్యక్షులు రమణారెడ్డి నూర్ భాషా సంఘం అధ్యక్షులు సలీంను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలతో పాటు ముస్లిం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.